https://vijayamdaily.com

# విజయం

పేజీలు : 8

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం / డిసెంబర్ 08 / 2022

https://vijayamdaily.com



## అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి





- త్వరితగతిన పూర్తి చేయండి
- వైరాలో పర్యటించి పలు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, డిసెంబర్ 7(విజయంన్యూస్):** అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ వైరా మండల కేంద్రంలో పర్యటించి పలు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రూ. 1.10 కోట్లతో నిర్మిస్తున్న గిరిజన భవన్ నిర్మాణ పనులు పరిశీలించి, పనుల్లో వేగం పెంచాలన్నారు. సంక్రాంతికి పనులు పూర్తి చేసి అందుబాటులో తేవాలన్నారు. అనంతరం వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులు ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులను పరిశీలించారు. టెన్నిస్ కోర్ట్, ఓపెన్ జిమ్, లాకర్స్ ఏర్పాటు

- మిగతా 2లో



### వికలాంగుల హక్కుల కోసం

## పోరాటం చేద్దాం

- ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**(ఖమ్మం-విజయంన్యూస్):** వికలాంగుల హక్కుల కోసం పోరాటం చేద్దామని, అందరం ఐక్యంగా ఉండి పోరాటం చేస్తే సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు దిగివస్తాయని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు.

బుధవారం ఖమ్మం అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథి ఎమ్మార్పీఎస్, వి.హెచ్. పి.ఎస్ , ఎం.ఎస్.పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

- మిగతా 2లో




### సింగరేణిపై ...

## మాట తప్పిన మోదీ

- లేదంటూనే సింగరేణి ప్రైవేటీకరణా ?
- సింగరేణి తెలంగాణాకు గుండెకాయ
- బొగ్గు బ్లాకులు లేకుండా సింగరేణి ఎలా నడుస్తది..
- బొగ్గు బ్లాకులు వేలం నిలిపేయాలి
- ఉద్దేశపూర్వకంగానే సింగరేణి నిర్వీర్యం
- మీడియా సమావేశంలో తెరాస లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

**న్యూఢిల్లీ / హైదరాబాద్ / ఖమ్మం, డిసెంబర్ 07:** సింగరేణిని ప్రైవేటీకరించబోమని ఆనాడు రామగుండంలో చెప్పిన ప్రధాని నేడు ఉద్దేశపూర్వకంగానే సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్రంపై మండిపడ్డారు. న్యూఢిల్లీలో ఎంపీ నామ బుధవారం మీడియాతో మాట్లాడారు. ప్రధాని గతంలో చెప్పిన మాటకు భిన్నంగా నేడు వ్యవహరించడం

- మిగతా 2లో







# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

(మొదటి పేజీ తరువాయి)
చేయాలన్నారు. పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం తెలంగాణ క్రీడా ప్రాంగణం స్థలాన్ని పరిశీలించారు.

ముళ్ల చెట్లు, పొదలతో ఉన్న స్థల శుభ్రం చేసి, చదును చేసినట్లు ఆయన అన్నారు. 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, ఫుట్ బాల్ ఫీల్డ్, క్రికెట్ పిచ్, వాలీబాల్, ఖోఖో, కబాడ్డి, లాంగ్ జంప్ తదితర క్రీడల కోర్టులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పనులు వెంటనే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తేవాలని ఆయన తెలిపారు. గురుకులాల పిల్లలకు ఈ ప్రాంగణాలు ఎంతో ఉపకరిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణా నాయక్, పంచాయితీ రాజ్ ఇఇ కెవికె. శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ డిఇ రాజు, ఏఇ విజయ్, వైరా మునిసిపల్ ఇంచార్జి కమీషనర్ అనిత, సుడా టిపిఓ భాస్కర్, తహసీల్దార్ అరుణ, మునిసిపల్ వైస్ చైర్మన్ ఎం. సీతారాములు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, అధికారులు తదితరులు ఉన్నారు.

## వికలాంగుల హక్కుల కోసం పోరాటం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)
పాల్గొని మాట్లాడారు. వికలాంగులకు వికలాంగుల బంధు ఇవ్వాలని, ప్రతి వికలాంగులకు డబల్ బెడ్ రూమ్ లేదా కనీసం ఇల్లను కట్టించి ఇవ్వాలని, పింఛన్ ను 6000 లకు పెంచాలని అలాగే వితంతువులకు మరియు వృద్ధులకు ఆసరా పింఛలను పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలంగాణ వస్తే రాజాధికారం వస్తుందని, మన బతుకులు మారుతాయి అని ఏరుకోరి పోరాటాలు చేసి, ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి తెచ్చుకుంటే మనకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మా డిమాండ్లను పరిష్కరించకపోతే వికలాంగుల అందరూ ఐక్యమై మరో ఉద్యమానికి సిద్ధమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు గోపాల్, సూరారపు సుజాత, ఆందే రాంబాబు, రాష్ట్ర అధ్యక్షులు గడ్డం ఖాసిం, మహిళా అధ్యక్షురాలు భవాని చౌదరి, ఖమ్మం జిల్లా విహెచ్పిఎస్ అధ్యక్షులు బొజ్జ జీవరత్నం, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి తోటపల్లి నాగరాజు, గుడిబండ్ల సురేష్, రాష్ట్ర నాయకులు సీతారాములు, ఎమ్మార్పిఎస్ నాయకులు బచ్చలకూరి వెంకటేశ్వర్లు, తూరు గంటి అంజయ్యు మాదిగ, మాచర్ల క్రాంతి కుమార్, కనకం జనార్ధన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిపై ...

# మాట తప్పిన మోదీ

(మొదటి పేజీ తరువాయి)
ఏమిటని ప్రశ్నించారు. సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని నిలిపేయాలని కోరారు. భవిష్యత్లో సింగరేణికి బొగ్గు గనులు దక్కకుండా చేయడమే కేంద్రం లక్ష్యంగా కనిపిస్తున్నదని అన్నారు. కోల్ బ్లాకులు లేకుండా సింగరేణి ఎలా నడుస్తుందని నామ ప్రశ్నించారు. తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణిని ప్రైవేటీకరించి, తెగనమ్మాలని చూడడం దారుణమన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించవద్దని గతంలో సీఎం కేసీఆర్ ప్రధానికి పలుమార్లు లేఖలు రాశారని, ప్రధాని కూడా రామగుండం వచ్చిన సందర్భంలో సింగరేణిని (ప్రైవేటీకరించబోమని అప్పుడు చెప్పి, ఇప్పుడు దారుణంగా వంచించారని అన్నారు. ఈరోజు తాము పార్లమెంట్లో అడిగిన ప్రశ్నలకు సింగరేణి నాలుగు బ్లాకులను (ప్రైవేటీకరిస్తున్నామని సమాధానం ఇచ్చారని, ఇది అన్యాయమన్నారు. దేశ వ్యాప్తంగా 38 బ్లాకులను అమ్ముతున్నట్లు కేంద్రం చెబుతుందని అన్నారు. తెలంగాణ అంటే కేంద్రానికి చిన్న చూపు అన్నారు. ఒక వైపు రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా అడ్డుకుంటూ మరో వైపు మైన్స్ కూడా లేకుండా అమ్మకానికి పెట్టారని దుయ్యబట్టారు. సింగరేణి ఒక్కటే కాదు దేశ వ్యాప్తంగా అనేక ప్రభుత్వ సంస్థలను కేంద్రం అమ్మకానికి పెట్టిందన్నారు. సింగరేణిని తెలంగాణాకే వదిలేయాలని డిమాండ్ చేశారు. సింగరేణికి సంబంధించి కేంద్రం వాటా



49 శాతమేనని, దానిని కూడా తెలంగాణానే తీసుకుంటుందని నామ అన్నారు. సీఎం చేసిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోకుండా సింగరేణి బ్లాకులను ప్రైవేటీకరించడం కరెక్ట్ కాదన్నారు. వేలాది మందికి జీవోనోపాధి కల్పిస్తున్న సింగరేణిని కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వెనుక అనుమానాలున్నాయని అన్నారు. సింగరేణి నుంచి దాదాపు రెండు వేలకు పైగా పరిశ్రమలకు బొగ్గు సరఫరా జరుగుతున్నదని, వేలాది మంది కార్మికులు సింగరేణిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్నారని, తెలంగాణ సమాజమంతా ఐక్యంగా కేంద్రం వైఖరిని ఎండగడుతుందని అన్నారు. తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్రాన్ని తెలంగాణ సమాజం సహించదన్నారు. తెలంగాణ వ్యతిరేక విధానాలపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీసి, దేశమంతటికి తెలియజేస్తామని అన్నారు. రాష్ట్రాన్ని ప్రోత్సహించకపోగా అంతులేని వివక్షత చూపిస్తూ రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటోందని నామ పేర్కొన్నారు. రాష్ట్రానికి చేసిన అన్యాయాలు, నిధుల నిలిపివేత, విభజన హామీల అమలులో వైఫల్యం, దివాలాకోరు రాజకీయాలు తదితర అంశాలపై పార్లమెంట్లో గర్జిస్తామని నామ స్పష్టం చేశారు.

VijayamTV
జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , య్యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.
విజయం టివి తెలుగు న్యూస్ చానల్

# జర్నలిస్టులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం



- జర్నలిస్టులతో విడదీయరానిబంధం
- సమస్యల పరిష్కారానికి కృషి
- టీయూడబ్ల్యూజే (టిజేఎఫ్) నగర మహాసభలో ఎమ్మెల్సీ తాతా మధు
- అట్టహాసంగా మూడు కమిటీల ఎన్నిక

**ఖమ్మం, డిసెంబర్ 7:** జర్నలిస్టులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందని, జర్నలిస్టులతో కేసిఆర్ కు విడదీయరాని బంధం ఉందని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా




మధు అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం నగర మహాసభ చిర్రా రవి అధ్యక్షతన బుధవారం టీఎన్జీవోస్ భవనంలో అట్టహాసంగా జరిగింది. ఈ సభలో ఎమ్మెల్సీ తాతా మధు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టులు గత ప్రభుత్వంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని కానీ కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలు వర్తింపజేసి, 100 కోట్ల నిధులను కేటాయించారని తెలిపారు. కరోనా బారిన పడిన జర్నలిస్ట్ బాధితులకు అండగా నిలిచారని, చనిపోయిన వారి కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్లు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వంటి సమస్యల పరిష్కారానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ విషయాలను రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే జర్నలిస్టులు మంచి శుభవార్త వింటారని ఆ విధంగా జర్నలిస్టులకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ




సందర్భంగా సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు నిరంతరం శ్రమిస్తున్నారని కానీ వారి జీవన స్థితిగతులు పరిశీలిస్తే బాధాకరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం కేంద్రంగా జర్నలిస్టులు చేపట్టిన ఈ సభ స్ఫూర్తిదాయకంగా ఉందని, ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తుందని, అందుకు తమ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. మరో అతిథి ఆర్జెసి విద్యాసంస్థల అధినేత ఆర్జెసి కృష్ణ మాట్లాడుతూ... జర్నలిస్టులు ఈ సమాజానికి మూల స్తంభంగా ఉన్నారని, అటువంటి జర్నలిస్టుల కుటుంబ నేపథ్యం దయనీయంగా ఉందని అయినా కూడా ప్రజా సమస్యల పట్ల వారు స్పందించే తీరు అభినందనీయమని అన్నారు. ప్రధాన సమస్యలు ఇళ్ల స్థలాలు, దళిత జర్నలిస్టులకు దళిత బంధువంటి విషయంలో జిల్లా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి తన వంతు సహాయం అందిస్తా నన్నారు. జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. టీజేఎఫ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సారథ్యంలో బలమైన శక్తిగా ఉందని, జర్నలిస్టుల పక్షాన నిలబడి పోరాడేది, సంక్షేమాభివృద్ధికి పాటుపడేది ఏకైక యూనియన్ తమ సంఘమేనని తెలిపారు. జర్నలిస్టు మిత్రులు ఇదే స్ఫూర్తిని, ఇదే వరవడిని కొనసాగించాలని ఈనెల 18న ఎస్ఆర్ గార్డెన్లో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నగర మహాసభలో ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ, నగర నూతన కమిటీ అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గుద్దేటి రమేష్ బాబు షేక్ జానీ పాషా, కోశాధికారిగా కొరకొప్పుల రాంబాబు, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బాలబత్తుల రాఘవ, అమరవరపు కోటేశ్వరరావు, కోశాధికారిగా సరస్వతీభట్ల శ్రీధర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా యలమందల జగదీష్, కరీష అశోక్, కోశాధికారిగా మందుల ఉపేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నేతలు సయ్యద్ ఇస్మాయిల్, వెన్న బోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాసరావు, రామకృష్ణ, ప్రశాంత్ రెడ్డి, రజినీకాంత్, రామిశెట్టి విజేత, సంతోష్, ఉపేందర్, మందటి వెంకటరమణ, పిన్నెల్లి శ్రీనివాస్, రాజు, నాగరాజు, కె.వి, ఈశ్వరి, భాస్కర్, నాగయ్య రాజేంద్రప్రసాద్, జక్కుల వెంకటరమణ, సంతోష్, సాయి, సీనియర్ జర్నలిస్టులు ప్రసేన్, శనగపాటి మురళీకృష్ణ, ఎడమ సమ్మిరెడ్డి, టీఎన్జీవోస్ నేతలు సాగర్, నందగిరి శ్రీనివాస్, టిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, డాక్టర్ కె.వి కృష్ణా రావు, జర్నలిస్టు లేతలు టీఎస్ చక్రవర్తి, తిరుపతిరావు, కోటేశ్వరరావు, ఉత్కంఠం శ్రీనివాస్, గోపి, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా..

**- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

- ప్రతి జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా ముందుకుసాగుతా: మంత్రి పువ్వాడ
- మంచి చేసే వారికి తోడుగా నిలవాలి: మంత్రి అజయ్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి 100 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. ఖమ్మం లోని అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు ఇంటి జాగ ఇప్పించే బాధ్యత తనదని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టమైన హామీ ఇచ్చారు.

జర్నలిస్టు మరణిస్తే రూ.లక్ష ఇవ్వడంతోపాటు వారి కుటుంబానికి నెలకు మూడువేల పింఛన్, పిల్లల విద్య కోసం ఒక్కొక్కరికి వెయ్యి చొప్పున అదనంగా ఇచ్చే ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేస్తామని చెప్పారు. జర్నలిస్టుల కొరకు గతంలో ఖమ్మం జిల్లాలో కానీ రాష్ట్రంలో కానీ ఎవరు చేసిందేమీ లేదని మంచి చేసిన వారికి జర్నలిస్టులు తోడుగా నిలవాలి అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరారు."ఊపర్ షేర్వాణీ.. అందర్ పరేషానీ" ఇదీ ముఖ్యమంత్రి



కేసీఆర్ అనేక సందర్భాల్లో రాష్ట్రంలోని జర్నలిస్టుల గురించి చెప్పే ముచ్చట అని జర్నలిస్టుల స్థితిగతులు తనకు తెలుసు నని చెప్తూ, వారి బతుకులు బాగుపడాలని మనస్ఫూర్తిగా కోరుకున్న వ్యక్తి కేసిఆర్ అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమం మొదలు ప్రత్యేక రాష్ట్రం సాకారమయ్యాక కూడా కేసిఆర్లో జర్నలిస్టు సమాజంపై ఉన్న మమకారం ఏ మాత్రం తగ్గలేదు అని రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జర్నలిస్టులకు ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేసి ఇచ్చిన మాటకు కట్టుబడ్డ వ్యక్తి ఒక్క కేసీఆర్ మాత్రమేనని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు అనుకూలంగా బస్సులు

- మణుగూరు టియస్ఆర్టీసీ డి.యం.టి.స్వామి

**మణుగూరు డిసెంబర్ 7( విజయం న్యూస్):** మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అనుకూలంగా బస్సు సర్వీసుల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, విద్యార్థులు తమలక్ష్యాలకు అనుగుణంగా కష్టపడాలని అప్పుడే విజయాలు సాధించగలుగుతారని టిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ స్వామి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు ప్రయాణ సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా తాను



చూసుకుంటానని కానీ విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు మణుగూరు పట్టణానికి, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఏకాగ్రతతో చదివితేనే లక్ష్యాలు సాధించడానికి అవకాశం ఉంటుందని దానికోసం విద్యార్థులు నిరంతరం శ్రమించాలని కోరారు. తరువాత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్, అధ్యాపకులు టిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ టి.స్వామిని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు అధ్యాపకులు అనిల్ కుమార్, మహ్మద్ కరీం, డాక్టర్ రమేష్ బాబు, రామ తిరుపతి, భాస్కరరావు, అశోక్, సాంబమూర్తి, నాగిరెడ్డి, జబ్బార్, కారం శిరీష, సతీష్, స్రవంతి, సువర్ణ, విద్ తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం

ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్చార్జ్లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.


విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్చార్జ్లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

# తెలంగాణ తెలుగుదేశం పార్టీ బహిరంగ సభకు చంద్రబాబు

**(కూసుమంచి-విజయంన్యూస్):** ఈ నెల 21 వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల



మైదానంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభకు పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీగా తరలిరావాలని తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి, మన భూమి ట్రస్ట్ ఫౌండర్, రచయత ఉబ్బెపల్లి అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌ని కలిశారు, తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బాధ్యత స్వీకరించిన సందర్భంగా అభినందనలు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా తెలుగు అశోక్ ఉబ్బేపల్లి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కృషి ఎనలేనిది అదేవిధంగా బడుగు బలహీన వర్గాలకు మేలు చేయాలన్న ఆలోచన నింపుకుని, పటేల్ పట్వారి వ్యవస్థను కూకటివేలతో పెకిలించి, తండాలకు గూడేల జీవన స్థితిగతుల సంక్షేమ పథకాలను అమలు చేసింది తెలుగుదేశం పార్టీ, ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టీలకు రాజకీయ ఓనమాలు దిద్దిన విధానం, వారికి రాజ్యాధికారం కల్పించింది కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమే అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో ఖమ్మం జిల్లా పాత్ర ఎంతగానో ఉంది, తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్షను గౌరవించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంపై పార్లమెంట్‌లో బిల్లు ఆమోదంపై మొదటి ఓటు వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు.

## "ముందస్తు అరెస్టులు సరికావు"

# అక్రమ అరెస్టు చేయడం అప్రజాస్వామికం

**తిరుమలయపాలెం, డిసెంబర్ 7 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండలం బుధవారం పోలీస్ స్టేషన్ నందు అక్రమ అరెస్టులు




చేశారని పి.డి ఎస్. యు. పాలేరు డివిజన్ కార్యదర్శి మాజీ రాకేష్ అన్నారు డిసెంబర్ 7న ప్రగతి భవన్ ముట్టడిని వాయిదా పెండింగ్ లోనున్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలి ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులు దోపిడిని అరికట్టాలి నిబంధనలు పాటించని ఇంజనీరింగ్ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలి శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ విద్య సంస్థలను రద్దు చెయ్యాలి జాతీయ నూతన విద్యావిదానాన్ని అమలును నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేయాలని న్యాయమైన డిమాండ్లతో ముట్టడి చేస్తున్నాము కానీ కొన్ని అనివార్య కారణాల వలన పోగ్రం వాయిదా వేసుకున్నామని అయినా అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదు అని మళ్లీ ముట్టడి తేదీని ముందస్తు ప్రకటిస్తామని విద్యారంగ సమస్యల మీద ప్రగతి భవన్ ముట్టడి స్తామనియన్నారు

ఈ కార్యక్రమంను తిరుమలాయపాలెం పిడిఎస్యు మండల నాయకులు మాగి గణ, త్రివేణి కొత్త, మాగి జస్వాంత్ తదితరుల నాయకులని అరెస్ట్ చేశారు వారిని బేషరతుగా విడుదల చేయాలనీ అన్నారుధ.

## విద్యార్థులకు విద్యా ప్రమాణాలు

# పెంచేందుకే తొలిమెట్టు

- **వైరా మండల కేంద్రంలో విద్యాధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, డిసెంబర్ 7(విజయంన్యూస్):** విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం వైరా మండల కేంద్రంలోని సోమారం క్లస్టర్ రైతు వేదికలో మండల విద్యాధికారులు, తొలి మెట్టు నోడల్





అధికారులు, ప్రధానోపాధ్యాయులతోతొలి మెట్టు కార్యక్రమంపై కలెక్టర్ నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలతో పాటు తర గతికి సంబంధించిన అభ్యాసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లలు, అక్షరాలను గుర్తించడం, పదాలు చదవడం, బేసిక్ మ్యాథ్స్‌పై పట్టు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసు కోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక పిల్లవాడు చక్కగా చదువుకోవాలి, రాయాలి అదేవిధంగా బేసిక్ మ్యాథ్స్ తెలిసేలా ఈ కార్యక్రమ కార్యాచరణ చేయాలన్నారు. చదువులో వెనుకబడి ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రాథమిక అభ్యసన వైపు తీసుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. స్వల్పకాలిక లక్ష్యాలను ఏర్పరచుకొని గత నవంబర్ మాసం వరకు నిర్దేశించిన లక్ష్య సాధన, సాధనకు చేపట్టిన చర్యల గురించి ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితర ఇన్ పుట్ లన్ని ఉన్నట్లు ఫలితం రావాలని ఆయన అన్నారు. రెగ్యులర్ తరగతులతోనే తొలిమెట్టు కార్యక్రమ అమలు చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు కార్యోన్ముఖులు అయితే సాధన ఏమాత్రం కష్టం కాదని ఆయన తెలిపారు. ఈ నెల 20 లోగా తరగతిలోని ప్రతి విద్యార్థి లక్ష్యం మేరకు ప్రగతి సాధనకు చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో మండల విద్యాధికారులు కె. వెంకటేశ్వర్లు, శ్యామ్ సన్, జయరాజ్, ఏఎంఓ రవికుమార్, తొలి మెట్టు నోడల్ అధికారులు, వైరా నియోజకవర్గంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు తుడుం దెబ్బ జిల్లా కమిటీ ఎన్నిక..

**మణుగూరు, డిసెంబర్ 07 (విజయం న్యూస్):** గురువారం ఉదయం 12 గంటలకు మణుగురు మండలంలో పద్మశాలి భవనంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తరుడుం దెబ్బ ) జిల్లా కమిటీ ఎన్నిక కలదని ఈ కార్యక్రమం నకు భద్రాద్రి జిల్లాకు చెందిన సంఘ కార్యకర్తలు నాయకులు ఆధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు వరసా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షులు పడిగ నారాయణ . మట్టా వినోద్ కుమర్ పర్శిక నర్సింహా రావు ప్రవీణ్ చంటి ' బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ మొక్కలు నరికిన వ్యక్తిపై కేసు నమోదు

- **ఎస్సై రామారావు**

**కారేపల్లి డిసెంబర్7 (విజయం న్యూస్):** చీమలపాడు పరిదిలోని రంగాపురం బీట్ పరిధిలోని అటవీశాఖ ప్లాంటేషన్ లో మొక్కలు నరికిన చీమలపాడుకు చెందిన నంబూరి వెంకటేశ్వరరావు పై అటవీ శాఖ బీట్ అధికారి బి.చందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్ ఐ పి. రామారావు తెలిపారు. ఈ నెల 5,6 తేదీలలో ప్లాంటేషన్ మొక్కలు నరికి భుజాన మోసుకు వెళ్తున్న దృశ్యాలు అటవి శాఖా సిసి కెమెరాలో రికార్డు కావడముతో వాటిని పరిశీలించి అధికారులు ఆధారాలతో బుధవారం పిర్యాదు చెయ్యగా కేసు నమోదు




చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. భవిష్యత్తులో ఎవరైనా అటవీశాఖ భూములలో ఆక్రమణలకు పాల్పడి అటవి సంపదను ధ్వంశము చేస్తే అటవి కేసులతో పాటు పోలీస్ కేసులు కుడా నమోదవుతాయని తెలిపారు.

## అధికారుల పర్యవేక్షణ లోపం...

# ప్రజాధనం వృధా

- **సీసీ రోడ్డు నిర్మాణ ప్రమాణాలు బేఖాతరు**
- **సొమ్ము చేసుకుంటున్న కాంట్రక్టర్లు**

**కారేపల్లి డిసెంబర్7 (విజయం న్యూస్):** ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాభివృద్ధి కోసం ఆహర్నిషలు శ్రమిస్తుంటే. మరో వైపు కింది స్థాయి అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రజాధనం వృధా అవుతోంది. దీంతో అధికారుల పర్యవేక్షణ






లోపం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వానికే కాదు రాష్ట్ర ముఖ్యమంత్రికి సైతం చెడ్డ పేరు తెచ్చేలా ఉంది. కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా పంచాయితీ లో ఇటీవల ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా 5 లక్షల రూపాయలతో వ్యయంతో వేసిన సీసీ రోడ్డును సదరు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో రోడ్డు అడ్డంగా పగుళ్లు వచ్చాయి. ఇది చూస్తే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుంది. అధికారుల, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ లకు కాసుల వరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టు పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటూన్నారు.


## పైనంపల్లి గ్రామం వద్ద అండర్ గ్రౌండ్ ఇచ్చి

# ఫ్లైఓవర్ నిర్మించాలి..

- **యడవల్లి నాగరాజు నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు**



**(నేలకొండపల్లి-విజయంన్యూస్):** నేలకొండపల్లి మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న రహదారిని పలు గ్రామల సౌక ర్యార్థం అండర్ గ్రౌండ్ నిర్మించి ఫ్లైఓవర్ నిర్మించాలని నేలకోండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు డిమాండ్ చేశారు.. రామ చంద్రపురం, బోదులబండ, మంద్రాజు పల్లి, చెన్నారం, మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ,జక్కేపల్లి కి సంబంధించిన రహదారి నిర్మాణం ఉన్నందున సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ప్రజలు వెళ్ళేందుకు సౌకర్యంగా పైనంపల్లి వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలని వారు కోరారు. ఈ రోడ్డుపై ఫ్లైఓవర్ నిర్మించకపోతే ఆయా గ్రామల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని. ఆయా గ్రామల ప్రజలు సౌకర్యార్థం తక్షణమే నిర్మాణం చేపట్టాలని లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేయల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు..




## ఘనంగా అయ్యప్ప "ఇరుముళ్ల" వేడుక

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 7 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో భవనమ్మ దేవాలయం వద్ద 40 అయ్యప్ప స్వాములు ఇరుముళ్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు 41 రోజులు నియమ నిష్టలతో అయ్యప్ప స్వాములు అయ్యప్పను స్మరిస్తూ నిత్యం పూజలు చేస్తూ కటోర దీక్షను కొనసాగించి బుధవారం భవనమ్మ దేవత సన్నిధిలో స్వాముల బంధుమిత్రులు వందల సంఖ్యలో పాల్గొని స్వాములకు భక్తితో పూలమాలలు వేసి అయ్యప్ప స్వామిని దర్శించుకొని క్షేమంగా తిరిగి రావాలని



వేడుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇరుముల్ల కార్యక్రమంలో అయ్యప్పలకు పూలమాలలు వేసిన ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య భవనమ్మ దేవతను దర్శించుకున్నారు స్వాములు గ్రామంలో అయ్యప్ప భజన పాటలతో ఊరేగింపుగా బయలుదేరారు ఊరేగింపు కార్యక్రమంలో అయ్యప్ప స్వాముల బంధువులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మొండికుంటలో

# కామాంధులు

- **ఒక కుటుంబాన్ని వేధిస్తున్న ఇద్దరు వ్యక్తులు.**
- **లొంగకపోతే భర్తని చంపుతామని బెదిరింపులు.**
- **రక్షణ కల్పించకపోతే మరణమే శరణ్యం అంటున్న బాధ్యురాలు..**

**మణుగూరు /మొండికుంట డిసెంబర్ 7 (విజయం న్యూస్):** మొండికుంట గ్రామానికి చెందిన గూడూరు ఉపేంద్ర భర్త శ్రీనివాస్ రెడ్డి వాళ్ల పక్కింట్లో నివాసం ఉంటున్న మేడవరపు సుధీర్ సురేష్ అనే వ్యక్తులు ఆమెను నిత్యం లైంగికంగా వేధిస్తున్నారు వాటికి లొంగకపోతే తన భర్తని చంపుతామని బెదిరిస్తున్నారు నిత్యం మద్యం సేవించి వచ్చి ప్రతిరోజు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు ఈ విషయమై గతంలో పోలీసు శాఖ వారికి అనేకసార్లు కంప్లైంట్ చేసిన పట్టించుకోలేదు దయచేసి నాకు రక్షణ కల్పించగలరని పోటీ శాఖ వారిని మళ్లీమళ్లీ కోరుతున్నాను.

## విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 7 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండల పరిధిలోని పిండిపోలు గ్రామంలో బుధవారం ప్రతి విద్యార్థి నిర్దిష్ట లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత



మధుసూదన్ అన్నారు మండలం లోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిర్దిష్ట లక్ష్యం ఎంచుకొని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని విద్యకు ధనిక పేద లేదని ఆయన అన్నారు ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు విదేశాలలో స్థిరపడ్డారని అన్నారు మొదట విద్యార్థులు ఎమ్మెల్సీ తాత మధుకు ఘన స్వాగతం పలికారు అనంతరం సరస్వతి విగ్రహాన్ని అందించిన విగ్రహ దాత పిండిప్రోలు గ్రామవాసి దొడ్డ చిన్న గురవయ్య, సతీమణి నాగమణిని సాల్వతో ఘనంగా సత్కరించారు ఎమ్మెల్సీని కళాశాల స్టాఫ్ శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, మండల రైతు బంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ, ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ గురవయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, కళాశాల చైర్మన్ రామయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పరిక పల్లి చంద్రశేఖర్, తాత రవీందర్, పసలాది ముత్తయ్య, చామకూరి వెంకట్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఎన్ ఎస్ పి ఓ బి రామయ్య, కళాశాల అధ్యాపకులు నారాయణ రావు, జి లలిత, రాయల కీర్తి, మురళీకృష్ణ సరస్వతి, విగ్రహానందించిన దొడ్డ చిన్న గురవయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ మహిళలు చెప్పింది పచ్చి అబద్ధం

- **నా మీద కావాలనే రాజకీయ కుట్రలు చేస్తున్నారు**
- **ఆరోపణలు వ్యక్తం చేసిన బీఎస్పీ మహిళ నాయకురాలు విజయకుమారి**



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** బీఎస్పీ పార్టీ మహిళలు చెప్పింది పచ్చి అబద్ధమని, వాస్తవాలు, నాపై అసత్య ప్రచారాలు చేయడం సరైంది.. కాదని మీరు నాలాగా మహిళలలేగా..? నామీద ఆర్ఎస్ కావాలని రాజకీయ కుట్రలు చేస్తున్నాడని బీఎస్పీ మహిళా నాయకురాలు విజయకుమారి ఆరోపించారు. స్థానిక ప్రెస్ క్లబ్లో బుధవారం వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు విజయకుమారి మాట్లాడుతూ నాపై అసత్య ప్రచారాలు చేయడం సరేంది కాదని అన్నారు. ఈ జిల్లాకు సంబంధం లేని వరంగల్ జిల్లా, నల్లగొండ జిల్లా మహిళా నాయకులతో కలిసి ప్రెస్ మీట్ పెట్టడం ఉద్దేశం ఏంటి..? బిఎస్పి జోనల్ మహిళా కన్వీనర్ కొల్లూరి రజిత నాకన్నా రెండు రోజుల ముందు పార్టీకి రాజీనామా చేస్తానని అని నన్నుకూడా రాజీనామా చేయి చేసి మా అందరి తరుపున నీ గొంతు వినిపించు, అప్పుడైనా మనకు జరిగిన అన్యాయం అర్ధమవుతుందని ఆమె చెప్పారని ఆరోపించారు. అప్పుడైన పార్టీ వాళ్లకు బుద్ధి వస్తుందని చెప్పిన ఆమె తెరాసలో చేరుతాను నా ఇంటి చుట్టూ తెరాస నాయకులు తిరుగుతున్నారు అని చెప్పి నువ్వు తెరాసలో చేరు అని ఉచిత సలహాలు ఇచ్చిందని ఆరోపించారు. నువ్వు ఆర్.ఎస్.పి ని అనలేని మాటలతో తిట్టలేదా..? అని ప్రశ్నించారు. నీది అవకాశ వాది రాజకీయామా కాదా..? నీకు నువ్వు ఆత్మ పరిశీలన చేసుకో అని ప్రశ్నించారు. నీతో పాటు ఖమ్మం వచ్చిన నర్రా నిర్మలా ప్రెస్ మీటింగ్ లో ఎందుకు కూర్చోలేదు నీకు అర్థమైందా..? నిన్ను పావులాగా వాడుకున్నారు ఇది గ్రహించుకొని అర్థవంతమైన రాజకీయం చేయ్యమని సలహా ఇచ్చారు. బీఎస్పీలో ఇబ్బంది కలిగిందని రజని చాలా సార్లు బాధపడిందని, నాకు చెప్పినప్పుడు నేను ఆమె కోసం మాట్లాడానని అన్నారు. ఇవాళ పక్క జిల్లాలనుండి వచ్చిన మహిళా నాయకులతో ప్రెస్ మీట్ పెట్టించడమేంటని ఆరోపించారు. మహిళల ఐక్యత అంటే , రాష్ట్ర వ్యాప్తంగా అందరికి ముఖ్యంగా ఆర్ఎస్పీ సార్ కి తెలుసు అని, నా అనుభవం ముందు నీ అనుభవం ఎంతా అని అన్నారు. నిజం నీకు తెలుసు ఆత్మ పరిశీలన చేసుకో, నామీద అనవసరంగా అవాకులు చవాకులు చేస్తే ఊరుకోనేదిలేదంటూ హెచ్చరించారు. పేదలకు ఇచ్చే ప్రభుత్వ ప్లాట్ లను దొంగ డాక్యుమెంట్లు తయారు చేసి అమ్ముకున్న చరిత్ర నాదికాదా..? అని ప్రశ్నించారు. ఇది నిజంకాకపోతే రా బహిరంగ చర్చకు ఇదే ప్రెస్ క్లబ్ లేదంటే ప్లేస్ నువ్వు చెప్పు అక్కడికి వస్తాను అన్ని నిరూపిస్తాను అని సవాల్ చేశారు. ఇంకా మీరు మౌనంగా ఉంటే నేను ఇప్పటివరకు ఖమ్మంలోనే మాట్లాడాను . తర్వాత హైదరాబాద్ నడిగడ్డలో అమరణ నిరాహార దీక్ష చేపట్టి ఆత్మ త్యాగానికైన వెనకాడనని, విజయకుమారి ఎప్పుడు తప్పు చేయదని, అది గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

## ఎం.పీ సంతోష్ జన్మదిన సందర్భంగా

# మొక్కలు నాటిన జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్, డిసెంబర్ 07(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ



అధ్యక్షులు పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు గ్రీన్ ఛాలెంజ్ రూపకర్త ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ జన్మదినం సందర్భంగా జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ నవీన్,బిఆర్ఎస్ పార్టీ బూర్గంపాడు మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి అవరణం నందు మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కామి రెడ్డి శ్రీలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ప్రకృతి తల్లిలాంటిదని, చెట్లు ప్రాణికోటికి ప్రాణాదారమని చెప్పారు. పర్యావరణం పరంగా గతంలో జరిగిన నష్టాలను పూరించే దిశగా ఈతరం యువత సమాజాన్ని పునర్నిర్మించాలని పిలుపు నిచ్చారు. మన ఇంటి పరిసరాల్లో, మనకు చేరువలో పచ్చదనాన్ని ఉంచుకోవాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బూర్గంపాడు మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని, మండల ప్రచార కార్యదర్శి తోకల సతీష్, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ నవీన్, డాక్టరు అనిత, డాక్టర్ శాంతి ప్రియ,శ్రీవాస్తవ,స్థానిక డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది,రెడ్డిపాలెం జనరల్ సెక్రెటరీ గొడేటి సుధాకర్, భూర్గంపహాడ్ యువజన ప్రధాన కార్యదర్శి శమాకురి సతీష్, మండల విద్యార్థి విభాగం సభ్యులు బర్ల ప్రవీణ్ కుమార్, ఐలపొంగి ప్రసాద్ ,కోటా సంతోష్,గోళ్ళ రవి,బిళ్ళ కంతి సతీష్, మేకా పున్నం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో జరుగు "యూనిటీ ఆఫ్ మాల" మండల స్థాయి సభను జయప్రదం చేయాలి

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 7 (విజయం న్యూస్):** తిరుమలయపాలెం మండలంలోని 15వ తారీఖున జరుగు "యూనిటి ఆఫ్ మాల" మండల స్థాయి మీటింగును జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని విలేకరుల సమావేశంలో "యూనిటి ఆఫ్ మాల" కరపత్రాన్ని రిలీజ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో "యూనిట్ ఆఫ్ మాల" జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నూతన సెక్రటేరియట్‌కి డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ పేరు పెట్టాలని శాసనసభ తీర్మానం చేసినట్లుగా ఢిల్లీలో నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేసినారు లేనియెడల "యూనిటీ ఆఫ్ మాల" ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ప్రకటించారు. "యూనిటి ఆఫ్ మాల" అధ్యక్షులు బుజ్జా రామకృష్ణ మాట్లాడుతూ 15వ తారీకు గురువారం నాడు మండల స్థాయి మీటింగును జయప్రదం చేయాలని కార్యక్రమంలో అన్ని గ్రామాల మాలలు పాల్గొని మన కమ్యూనిటీని వారు ఐక్యతగా ఉండాలని విజ్ఞప్తి చేశారు ఆ క్రమంలోనే అన్ని గ్రామాల నుండి మండల కమిటీలను ప్రకటించడం జరుగుతుందని అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నారు పాలేరు నియోజకవర్గ కన్వీనర్ కమటం లక్ష్మణ్ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎంపీ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**అశ్వాపురం, డిసెంబర్ 7,(విజయం న్యూస్):** ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ సలహా మేరకు బుధవారం




గ్రీన్ ఛాలెంజ్ రూపకర్త రాజ్యసభ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీమండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మండల యువజన ప్రచార కార్యదర్శి జూపల్లి కిరణ్, మడిపల్లి రమేష్, మర్రి రాంబాబు, కరకపల్లి డేవిడ్, కాలవ సంసోన్, మేకల భాస్కర్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


## నాచారం అడవిలో మళ్లీ చిరుతపులి, ఎలుగుబంటి అలజడి

- వేరేచోట రెండింటి పాదముద్రల గుర్తింపు

**ఏన్కూరు, డిసెంబర్ 7(విజయం న్యూస్):** ఏన్కూరు మండలం నాచారం-మేడేపల్లి అడవి ప్రాంతంలో మళ్లీ చిరుతపులి, ఎలుగుబంటి సంచారం కలకలం రేపుతున్నాయి. బుధవారం అదే అటవీ ప్రాంతంలో వేరేచోట ఈ రెండు జంతువుల పాదముద్రలను అటవీ అధికారులు గుర్తించారు. పత్తి, మిరప పొలాల దగ్గరలోనే ఈ జంతువుల పాదముద్రలను గుర్తించడంతో కూలీలు, రైతులు భయాందోళన చెందుతున్నారు. పశువులు, కాపరులు అప్రమత్తంగా ఉండాలని, అటువైపు వెళ్ళరాదని అటవీ అధికారులు కోరుతున్నారు. ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు సమాచారమిస్తున్నారు.













## ప్రజా రవాణా సంస్థలను నిర్వీర్యం చేసే కుట్రలను ప్రభుత్వాలు విరమించుకోవాలి

- తెలంగాణ ఆర్టీసీలో ప్రజాస్వామ్య హక్కులు పునరుద్ధరించాలి,కార్మిక సమస్యలు పరిష్కరించాలి.
- ఆర్టీసీ కార్మికులకు రావలసిన రెండు వేతన సవరణలు వెంటనే అమలు చేయాలి.
- ఆర్టీసీ ఎస్ డబ్ల్యు ఎఫ్ ఖమ్మం రీజియన్ 11 వ మహాసభలో కళ్యాణం, ఏజీ రమేష్ ల డిమాండ్




**(ఖమ్మం-విజయంన్యూస్):** ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీలను నిర్వీర్యం చేసే విధానాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని, తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతించి ప్రజాస్వామిక హక్కులు పునరుద్ధరించాలని, ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన రెండు వేతన సవరణలు వెంటనే అమలుచేయాలని భారత కార్మిక సంఘాల కేంద్రం (సిఐటియు) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెం లోని కొత్తగూడెం క్లబ్ (జంగం రంగయ్య ప్రాంగణం) లో అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, బాణాల రాంబాబు, ఎ.పద్మావతి లు అధ్యక్ష వర్గంగా నిర్వహించిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ (ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు) 11వ మహాసభలో కళ్యాణం వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహాసభల ప్రారంభ సూచికంగా యూనియన్ అధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు అరుణారుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చారిత్రాత్మక 55 రోజుల ఆర్టీసీ సమ్మెకు సంబంధించిన కార్మిక పోరాటాల ఛాయాచిత్ర ప్రదర్శనను గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గగులోత్ ధర్మానాయక్ ప్రారంభించారు. మహాసభల వేదికపై భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు యూనియన్ వ్యవస్థాపక సభ్యులు జంగం రంగయ్య చిత్రపటాలకు కళ్యాణం వెంకటేశ్వరరావు,మన్నెం నర్సిరెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అమరవీరులకు సంతాపం తెలుపుతూ గుండు మాధవరావు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా హాజరైన ప్రతినిధులు మౌనం పాటించి నివాళులర్పించారు.మహాసభలో కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రారంభోప న్యాసం చేస్తూ,ఆర్టీసీ సంస్థ రక్షణ కోసం కార్మికులు దేశభక్తియుతమైన చారిత్రత్మక సమ్మెలు నిర్వహించారని కార్మికుల పోరాటాల ఫలితంగానే ఆర్టీసీ సంస్థ రక్షింపబడిందని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు తమ హక్కుల సాధన,సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే అసంఘటితరంగ కార్మికుల పోరాటాలకు అండగా ఉండాలని సూచించారు. సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జే.రమేష్ ప్రసంగిస్తూ ఆర్టీసీ కార్మికుల ఐక్యత సమస్యల పరిష్కారం కోసం పోరాటం నినాదంతో ఆర్భవించిన ఎస్.డబ్ల్యూ.ఎఫ్ ఆర్టీసీ కార్మికులందరి నోట ఐక్య పోరాటాల నినాదాన్ని పలికించి విజయం సాధించిందన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటమే ఏకైక మార్గమని చైతన్యవంతమైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యకర్తలు ఆర్టీసీ కార్మికులందరినీ పోరాటాలకు సన్నద్ధం చేయాలని పిలుపు నిచ్చారు. ఖమ్మం రీజియన్ కార్యదర్శి గడ్డం లింగమూర్తి కార్యదర్శి నివేదిక ప్రవేశపెడుతూ,ఖమ్మం రీజియన్ లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మికులు ఇచ్చిన స్థానిక గుర్తింపును కార్మిక సమస్యల పరిష్కారానికి అదనపు ఆయుధంగా ఉపయోగించామని, ఆర్టీసీ కార్మికులందరి అభిమానాన్ని పొంది ఖమ్మం రీజియన్ లో అగ్రగామి సంఘముగా ప్రథమ నిలిచామని పేర్కొన్నారు. అనేక మంది మహనీయుల త్యాగాలతో నిర్మించబడిన సంఘంలో కార్మికవర్గం కోసం పని చేసే అవకాశం కలగడం గర్వకారణం అన్నారు. రీజియన్ కోశాధికారి ఎస్.కే.పర్వీన్ ఆర్థిక నివేదిక ప్రవేశపెట్టారు.కార్యదర్శి నివేదిక,ఆర్థిక నివేదిక పై ప్రతినిధులు చర్చలలో పాల్గొని ఏకగ్రీవంగా ఆమోదించారు. మహాసభ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అభివృద్ధి, నిర్మాణంలో క్రియాశీలకంగా వ్యవహరించి ఉద్యోగ విరమణ చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నెం నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు పిట్టల మల్సూర్,రామయ్య చారి,జిఎం రావు,ముత్తయ్య,బుగ్గవీటి లింగ మూర్తి, సిహెచ్.కోటేశ్వరరావు తదితరులను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### ఏకగ్రీవంగా ఎన్నికైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ నూతన కమిటీ

అధ్యక్షులు: బాణాల రాంబాబు (మణుగూరు), కార్యదర్శి : పిట్టల సుధాకర్ (ఖమ్మం), ప్రచార కార్యదర్శి : తోకల బాబు (ఖమ్మం), కోశాధికారి : ఎస్.కె.పర్వీన్ (ఖమ్మం) తో పాటు 17 మంది కార్యవర్గ సభ్యులు 18 మంది కమిటీ సభ్యులతో మొత్తం 35 మందితో నూతన రీజియన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనది. ఉత్సాహ పూరిత వాతావరణంలో ప్రారంభమైన మహాసభ యాసా నాగేశ్వరరావు (వైయన్) వందన సమర్పణతో ముగిసిన కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జె.రమేష్,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మన్నెం నర్సిరెడ్డి, మంత్రి ప్రగడ సీతారామారావు (రాంబాబు)రాష్ట్ర కోశాధికారి ఆడెపు వెంకటేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి జెల్లా పద్మావతి,సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా రమేష్ నాయకులు డి.వీరన్న స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు వేము జాకబ్, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, ఇ.సామేలు, ఇవీలు,ఎస్.రమాదేవి, ఎస్.కె.పర్వీన్, కూరపాటి రామారావు, భూక్యా బాలకృష్ణ, కురువటి ప్రతాప్, చింతల చెరువు వెంకట కృష్ణారెడ్డి, ఏ.పద్మావతి మధిర వెంకన్న, తల్లపురెడ్డి చిన్న నర్సిరెడ్డి,గుండు మాధవరావు, సిరిపురపు సీతారామయ్య, షేక్ జానీమియా, చెరుకు శీనన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను కనబరిచిన పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత

**(ఖమ్మం-విజయంన్యూస్):** ఖమ్మం నగరం ఇటీవల నీట్ ఎగ్జాంలో ప్రతిభను కనబరిచి, మంచి ర్యాంకు సాధించి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీట్లు సాధించినటువంటి విద్యార్థులను పెద్దలు కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు ఆధ్వర్యంలో సన్మానించి ఆర్థిక సహకారం అందించడం జరిగింది. ఖమ్మం రమణ గుట్ట ప్రాంతంలో రాచమంటి వెంకటేశ్వర్లు యాదవ్ నాగమణి కుమారుడు రాచమంటి సాయి నీట్ లో స్టేట్ 2585 ర్యాంక్ సాధించి వనపర్తి ప్రభుత్వ వైద్య కాలేజీలో సీటు రావటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తండ్రి వెంకటేశ్వర్లు కూలి పని చేస్తు జీవనం సాగించే నిరుపేద కుటుంబం కావటం తో చదువు కోసం కర్చు పెట్టలేని పరిస్థితిని గమనించిన యాదవ పెద్దలు అందరు కలిసి రూ.లక్ష ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదే విధంగా ఖమ్మం నగరం పత్తి మార్కెట్ 31 వ డివిజన్ ప్రాంతానికి చెందిన తొట్టి యాదగిరి యాదవ్ యాదమ్మ కుమార్తె సౌజన్య "మేడ్చల్ మెడ్ సిట్ మెడికల్ కళాశాల" లో ఫ్రీ సీట్ రావటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ వారిద్దరినీ శాలువాతో సన్మనిచటం జరిగింది. అదే విధంగా ఖమ్మం గ్రెన్ మార్కెట్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్‌గా నియమితులైన సారిక రాము ను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మేకల సుగునరావు, చావలి



నాగరాజు, ఇమ్మడి గోపాల్ రావు, తొట్టి ఎల్లయ్య, వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య, ఎలక్ట్రిసిటీ ఏడి నాగార్జున, పాశం వెంకయ్య, మాజీ కార్పొరేటర్ చేతులు నాగేశ్వరావు, బస్వాపురం సర్పంచ్ రాసాల మోహన్ రావు, బారి మలుసూరు, మేకల నాగేశ్వరరావు, పెరుగు వెంకటరమణ సిబ్బంది వెంకటేశ్వర్లు ఇంక పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.





# జర్నలిస్టులకు దళితబంధు ఇవ్వండి

● **ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి**

**ఏన్కూరు, డిసెంబర్ 7(విజయం న్యూస్):** మండలంలో పనిచేస్తున్న దళిత జర్నలిస్టులకు దళిత బంధు మంజూరు చేయాలని ఏనుకూరు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బుధవారం ఏన్కూరు వచ్చిన ఎమ్మెల్యే రాములు నాయక్ వారు వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్ల నుంచి పత్రికారంగంలో పనిచేస్తున్న దళిత జర్నలిస్టులకు తప్పనిసరిగా దళిత బంధును మంజూరు చేయాలని జర్నలిస్టులు కోరారు. దీనిపై ఎమ్మెల్యే రాములు నాయక్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జె.కృష్ణమాచారి. బండి శంకర్, కొవూరి రామారావు, ఎస్ కె. పాషా, ఎక్కిరాల వంశీ, సిహెచ్.రాంబాబు, తిరుమలరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో చెకుముకి సైన్స్ సంబరాలు

### జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 9నుండి 11వరకు

**కల్లూరు డిసెంబర్07 (విజయం న్యూస్):** రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్2022 సంబరా లు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్ట ణంలో రంగినేని సుజాత మోహనరావు ఎడ్యుకేషనల్ & ఛారిటబుల్ ట్రస్ట్ నందు డిసెంబర్ 9నుండి11వరకు నిర్వహించబడు ను.ఈ రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కోసం ఖమ్మం జిల్లా నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు(తెలుగు మీడియం), టీ.స్.ఆర్.స్%ఎ%జె.సీ ఏన్కూరు(ఆంగ్ల మాధ్యమం), హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ ఖమ్మం (ప్రైవేట్పాఠ శాలల విభాగం) పాల్గొంటాయి,వీరు గత నెల 27వ తేదీన జరిగిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ స్థానం పొందినారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివన్నారా యణ,ప్రధాకార్యదర్శి కారుమంచి రామారా వు ఇరువురు మాట్లాడుతూ పాఠశాల,మం డల మరియు జిల్లాస్థాయిలో నిర్వహించి బడిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథ మ స్థానం పొందిన మన జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచాలని,అలాగే జిల్లాకు ప్రథమ బహుమతి తీసుకురావాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల ఆశీస్సులతో మళ్లీ అధికారంలోకి..

● **ఎమ్మెల్యేకు ఘన స్వాగతం**

**ఏన్కూరు, డిసెంబర్ 7(విజయం న్యూస్):** ప్రజల ఆశీస్సులతో టిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ అన్నారు. ఏన్కూరులోని రైతు వేదికలో బుధవారం ఎమ్మెల్యే రాములు నాయక్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితరవాటికి చెందిన 50 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ




సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ఈ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని, ప్రజల ఆశీస్సులు, అండదండలతో రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తొలుత ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెంజ్ వరలక్ష్మి జడ్పిటిసి బాదావత్ బుజ్జి సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ రైతుబంధు మండల కన్వీనర్ మేడ ధర్మారావు, సర్పంచులు రుక్మిణి, కాంతి, ఎంపిటిసిలు చీరాల కృష్ణవేణి, లచ్చిరాం నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలు నాయక్, శివ, పద్మ, శేషగిరిరావు, నరసింహారావు, విజయకుమారి, ప్రసాద్, సుహాసిని, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సమాజానికి దిక్సూచి చిత్తారు శ్రీహరి యాదవ్

### - డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి డిసెంబర్7 (విజయం న్యూస్):** రాజకీయాలకతీతంగా వర్గాలకతీతంగా యాదవుల కోసం అహర్నిశలు కృషిచేసిన చిత్తారు శ్రీహరి యాదవ్ యాదవ సమాజానికి దిక్సూచి అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.చిత్తారు శ్రీహరి యాదవ్ 11 వర్ధంతి సందర్భంగా బుధవారం పండితాపురం గ్రామంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే యాదవులనిచైతన్యపరిచి, అధిక జనాభా ఉన్న యాదవులకు రాజకీయాల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలని కోరారని అన్నారు. రాజకీయ అధికారం లేనిది అభివృద్ధి సాధించలేమనిదృఢ సంకల్పంతో సంఘటిత పరచిన మహా వ్యక్తి అని కొనియాడారు. అనతి కాలంలోనే యాదవుల్ని చైతన్యవంతం చేసి, ఖమ్మం జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి యాదవ సమాజానికి దిక్సూచిగా నిలిచిపోయిన చిత్తారి శ్రీహరి యాదవ్ సేవలు మరువరాని వని అన్నారు. నాకు వ్యక్తిగతంగా చేదోడువాదోడుగా నిలిచిన మంచి స్నేహితుని కోల్పోయానని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, అరిపిన్ని అశోక్,చింతల పెద్ద వెంకయ్య, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మాజీ ఉప సర్పంచి భూక్య లాలు, జోగూడెం సర్పంచ్ భగవాన్, తురక బిక్షం, భూక్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కొండబాల సతీమణికి పొంగులేటి నివాళి

**(ఖమ్మం-విజయంన్యూస్):** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైరా మండలంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని కొండకొడిమలో జరిగిన రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు సతీమణి రాజేశ్వరమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆమె మృతి కొండబాల కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని దేవుణ్ణి వేడుకున్నారు. అంత్యక్రియల్లో పొంగులేటితో పాటు రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతగాని జైపాల్, ఎంపీపీ గోసు మధు, ఖమ్మం కార్పొరేటర్ మలీదు జగన్, బొమ్మెర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**ఎఫ్.ఆర్.వో కుటుంబానికి పొంగులేటి పరామర్శ**

**రఘునాథపాలెం:** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రఘునాథపాలెం మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని ఈర్లపూడి గ్రామంలో ఇటీవల భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో గుత్తి కోయల చేతిలో దారుణహత్యకు గురైన ఎఫ్.ఆర్.వో. శ్రీనివాసరావు



కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళ్లర్పించారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలను సందర్శించి పలు కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు.

# ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు గింజల జన్మదిన వేడుకలు

**కామేపల్లి డిసెంబర్7( విజయం న్యూస్):** కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి జన్మదిన వేడుక లను ఇల్లందు నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం పాత లింగాలలో ఘనంగా నిర్వహించారు.



ఈ వేడుకలలో సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ,స్థానిక జడ్పిటిసి బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్, ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, రామచందర్ నాయక్, జిల్లా నాయకులు మద్దినేని రమేష్, ఇల్లందు టౌన్ మాజీ అధ్యక్షులు ఎస్ కే జానీ,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఇల్లందు టౌన్ ప్రెసిడెంట్ దొడ్డ డేనియల్,ఇల్లందు రూరల్ అధ్యక్షులు పులి సైదులు, పోశం వెంకటేశ్వర్లు,ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య,సర్పంచ్ కిన్నెర నాగయ్య,బీసీ సెల్ చల్ల మల్లయ్య,ఇల్లందు యూత్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు,భూక్య బాలు, చామంతుల విశ్వనాథం,నల్లమోతు వెంకట నరసయ్య,బానోత్ సంతు,ఆలోత్ శివ,మాలోత్ భావ్ సింగ్,ఆలోత్ మోహన్,మాలోత్ ప్రేమ్ కుమార్,లావుడ్య వినోద్,లావుడ్య సాయి,ఆలోత్ భావుసింగ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కుకు
# నమోదు చేసుకోండి

● డాక్టర్ బి శ్రీనివాస్

**మణుగూరు డిసెంబర్ 7( విజయం న్యూస్):** మణుగూరు ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత కలిగి ఉంటుందని కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం ఫామ్ 6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం, మణుగూరు రెవెన్యూ శాఖ, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఓటు హక్కును కలిగి సమర్థవంతమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో భాగస్వాములు కావాలని దానికోసం ముందుగా ఫామ్ 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్, రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు అధ్యాపకులు అనీల్ కుమార్, మహ్మద్ కరీం, డాక్టర్ రమేష్ బాబు, జి. రామ తిరుపతి, భాస్కరరావు, సాంబమూర్తి , అశోక్, నాగిరెడ్డి, జబ్బార్, కారం శిరీష, సతీష్, స్రవంతి, సువర్ణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏన్కూరు ఎస్సైపై
## రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు

**ఏన్కూరు, డిసెంబర్ 7 (విజయం న్యూస్):** ఏన్కూరు ఎస్ఐపై రాష్ట్ర మహిళా కమిషన్ లో ఓ మహిళ ఫిర్యాదు చేసిన సంఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని బురదరాఘవాపురం గ్రామానికి చెందిన అనీషా అనే మహిళ స్థానిక ఎస్సైపై రాష్ట్ర మహిళా కమిషన్ లో ఫిర్యాదు చేసింది. తనను తన భర్త వేధిస్తున్నాడని గత కొన్ని రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్ లో అనీషా ఫిర్యాదు చేసింది. దీంతో ఎస్సై సాయి కుమార్ భార్య, భర్తలను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ తన భర్తపై కేసు నమోదు చేయాలని అనీషా కోరడంతో ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అయితే ఎస్ఐ తనపట్ల అసభ్యంగా మాట్లాడారని అనీషా రాష్ట్ర మహిళా కమిషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై ఎస్ఐ సాయికుమార్ ను వివరణ కోరగా అలాంటిదేమీ లేదన్నారు. భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చానే తప్ప అసభ్యంగా మాట్లాడలేదని తెలిపారు.

## పరిశుభ్రతే ఆరోగ్య రక్ష...

**నూగురు వెంకటాపురం,డిసెంబర్ 7(విజయం న్యూస్):** మండలంలోని రామవరం గ్రామంలో ఎం సి హెచ్ ఎదిర వారి ఆధ్వర్యంలో అంటువ్యాధుల బృందం బుధవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారు. అనంతరం సంచార వైద్యాధికారి రాజమౌళి మాట్లాడారు.

గ్రామస్తులకు అంటూ వ్యాధులు శోకకుండా జాగ్రత్తలను సూచించారు. పరిసరాల



పరిశుభ్రతే ఆరోగ్య రక్షగా హితవు పలికారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు ప్రథమ చికిత్స తో పాటు మందులు అందించారు. వైద్య సిబ్బంది అనసూర్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



2020 సం"లో గిరిజనుల పాకలను తొలగించేందుకు వచ్చిన అధికారులు.



వాడగూడెం ప్రభుత్వ స్థలంలో నిర్మించుకున్న గుడిసెలు.

# వారికి అట్ట..! వీరికి ఇట్ట..!!

**రెవిన్యూ గ్రామం నూగురు సర్వే నంబర్ 1 లో ఉన్న ప్రభుత్వ స్థలంలో హెలికాప్టర్ కొరకు కేటాయించిన రెండు ఎకరాల స్థలాన్ని మినహాయించి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో 2020 సంవత్సరమున కొందరు ఆదివాసులు గుడిసెలను వేయటం జరిగింది. అప్పుడు సంబంధిత అధికారులు ఎల్ ప్యాడ్ సాకుతో గుడిసెలను తొలగించి సిమెంట్ స్తంభాలను, రేకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంవత్సరం సుమారు ఐదు నెలల క్రితం వాడగూడెం రెవిన్యూ గ్రామం సర్వేనెంబర్ 44పి లోని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారిని తొలగించడంలో కాలయాపన ఎందుకు జరుగుతుంది. ఏజెన్సీలోపూర్తి హక్కు కలిగిన వారికి అట్టా.. అధికారాన్ని చూపి, చట్టాన్ని ఉల్లంఘించి గుడిసెలు నిర్మించుకున్న వీరికి ఇట్టా.. వ్యవహరించడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది...**

● అర్హులను తొలగించి.. అనర్హులకు ఆసరా?

● మాకు కావాలి.. మాకే కావాలి అంటూ కీచులాట.

● ఆక్రమణదారులపై చర్యలు తప్పవు.

**నూగురు వెంకటాపురం, నవంబర్ 7 (విజయం న్యూస్):** షెడ్యూల్డ్ ప్రాంతంలో పూర్తిగా సర్వాధికారాలు కలిగిన వారు ఎవరైనా ఉన్నారంటే అది ఆదివాసీలే. అది గుర్తించిన ప్రభుత్వాలు సైతం ప్రత్యేకమైన చట్టాలను కల్పించాయి. ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే హక్కు పూర్తిగా గిరిజనులకే చెందుతుంది. కానీ వారి హక్కులు పాలకుల చేతిలో దుర్వినియోగం అవుతున్నాయి. దానికి నిదర్శనమే 2020 సంవత్సరంలో ఆదివాసుల తొలగింపు. పాలకులు ఆర్థిక, రాజకీయ బలాన్ని ఉపయోగించి అధికారులను తప్పు ద్రోవ పట్టించి తొలగించినట్లుగా కొందరు గిరిజన నాయకులు ఆరోపిస్తున్నారు.

**అర్హులను తొలగించి.. అనర్హులకు ఆసరా? :**

షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులు ప్రభుత్వ భూములను ఆక్రమించి స్థిరాస్తులను కూడబెట్టుకోవడం రాజ్యాంగ విరుద్ధం. అయినప్పటికీ ఇరువురు కూడా జీవనం కలిసే కొనసాగిస్తున్నారు. కానీ గిరిజనేతరులు వారి హక్కులను పూర్తిస్థాయిలో అనుభవిస్తూనే గిరిజన ఫలాలను లబ్ధి పొందాలని దురాశతో చట్టాన్ని అతిక్రమిస్తున్నారని కొందరి గిరిజన నాయకుల ఆవేదన. గిరిజనులు ఎప్పుడు ఇతరుల హక్కులను కాలరాసేందుకు ప్రయత్నించ లేదనేది వారి వాదన. అలాంటిది అమాయకులైన గిరిజనుల హక్కులను హరించాలనే నెపంతో కొందరు రాజకీయ, ఆర్థిక అండతో అధికారాన్ని ప్రదర్శిస్తూ అనర్హులైన వారికి ఆసరాగా ఉంటూ అర్హులను తొలగించేందుకు కుట్రలు చేయడం సరికాదని గిరిజన నాయకుల వాదిస్తున్నారు.

**మాకు కావాలి.. మాకే కావాలంటూ కీచులాట :**

వాడగూడెం (జి) రెవిన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 44పి ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసిన వారిలో వారే కీచులాడుకుంటున్నారు. దౌర్జన్యంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిందే కాకుండా మాకు కావాలి..లేదు..మాకే కావాలి అంటూ వాదన.. ప్రతి వాదనకు దిగుతున్నారు. హంగు, ఆర్భాటం వారికే ఉందంటూ కొందరు, సకల సౌకర్యాలు వారికే ఉన్నాయంటూ మరికొందరు పలుకుతున్నారు. ఇదంతటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అర్హత లేని వారందరూ గుమికూడి భూమిని ఆక్రమించి వారిలో వారే గొడవలు పెట్టుకుంటూ అది కాస్త ఉధృత రూపం దాల్చిందని మండల వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు.

**గ్రామపంచాయతీ అధికారికి వాటా ఉందా?**

ప్రభుత్వ స్థలంలో గ్రామపంచాయతీ అధికారికి రెండు వాటాలు ఉన్నాయంటూ ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలు విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా ఆ స్థలంలో వేసిన గుడిసెలకు తనకు ఎటువంటి సంబంధం లేదంటున్నాడు. కావాలనే కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఇష్టానుసారంగా ఎవరైనా ఆరోపిస్తే వారిపై చట్ట చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చరవాణిలో తెలిపాడు.

**ఆక్రమణదారులపై చర్యలు తప్పవు: తహశీల్దార్ అంటి నాగరాజు**



ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినది ఎంతటి వారైనా చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. ఆ స్థలాన్ని ఆక్రమించిన 18 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే వారికి శిక్షపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆ స్థలాన్ని ఆదివాసి కమ్యూ నిటీ హాల్‌కు కేటాయించినట్లు, జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు విజయం దినపత్రికకు తెలిపారు.

# బీడీ శర్మ ఆశయ సాధనకు కృషి చేద్దాం...



**నూగురు వెంకటాపురం,డిసెంబర్ 7(విజయం న్యూస్):** భారత దేశంలోని గిరిజన హక్కుల నినాదమైన బీడీ శర్మ ఆశయ సాధనకు ఆదివాసిలంతా ఐక్యంగా కృషి చేయాలని ఏ.ఎన్.ఎస్.విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు కుర్సం విజయ్ అన్నారు. అంకన్నగూడెంలో బీడీ శర్మ 7వ వర్ధంతిని గ్రామస్థుల సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చిత్రటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆదివాసీ అస్థిత్వ పోరాట చైతన్య యాత్ర అంకన్నగూడెం, పాలెం గ్రామాలకు చేరింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడారు. అడవులకు ఆదివాసీలకు అవినాభావ సంబంధం ఉందనీ, జన్మ హక్కు గా శర్మ అనేవారని గుర్తు చేశారు. ఐఎస్ అధికారిగా ఉండి ఆదివాసీల ఉన్నతి కోసం కేంద్ర ప్రభుత్వము పై ఒత్తిడి తీసుకు వచ్చారన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సంపదంతా ఆదివాసీల సొంతమని ,అది మైదాన ప్రాంతాల అభివృద్ధికి తరలించడం సరికాదని కేంద్ర ప్రభుత్వం తో కొట్లాడి పీసా చట్టం రావడానికి కారణమైన వ్యక్తి అన్నారు. ఆదివాసీల ఆత్మ బంధువని కొనియాడారు. ఆయన సేవలు చిరస్మర నీయం అన్నారు. మహేష్, శంకర్, ఆదివాసీలు పాల్గొన్నారు.